జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 18, జనవరి 2025 పేజీలు 7



## గుడుంబా నిర్మూలనకై ప్రత్యేక కార్యక్రమం

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ అరుణ్ కుమార్**

పరకాల, జనవరి 17, ప్రజా జ్యోతి.

గుడుంబా నిర్మూలనకై ప్రత్యేకమైన కార్యచరణ చేపట్టడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ అరుణ్ కుమార్ అన్నారు. తెలంగాణ స్టేట్ ప్రొవిజినల్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ అరుణ్ కుమార్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు నాటసార తయారు కేంద్రాలపై దాడులు నిర్వహించి అరెస్టు చేసిన వారిని స్థానిక తహసిల్దార్ల వద్ద బైండోవర్ చేయాలని, వారి దగ్గరున్న వస్తువులను కూడా వెంటనే జప్తు చేయాలని తెలిపారు. బైండోవర్ అయిన తర్వాత రెండోసారి కూడా నాటు సారాయి విక్రయం రవాణా తయారుచేస్తే వారిపై బ్రీత్ కేసు నమోదు చేసి రెండు లక్షల జరిమానా లేదా సంవత్సరం పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని పీడి యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ రూరల్ అసిస్టెంట్ ప్రొఫెషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎం మురళీధర్, పరకాల ఎక్సైస్ సీఐ తాతాజీ, ఎస్సైలు జ్యోతి, సులోచనలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను
# అందించేందుకు కృషి చేయాలి



**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్**

6లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 16, ప్రజా జ్యోతి.

ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళిత బంధు, ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ ఆవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అందించే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు వివరించారు.

## సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై
# కలెక్టర్ పర్యవేక్షణ

భూపాలపల్లి బ్యూరో జనవరి 17 (ప్రజా జ్యోతి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9 వ తేదీలలో జరిగే మహ కుంభాభిషేకం, మే లో జరుగు సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మే15 నుండి 26 వరకు జరుగు సరస్వతీ పుష్కరాలు, ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభి షేకం కార్యక్రమాలు నిర్వహణ,ఆలయ అభివృద్ధి పనులపై ...

2లో..



# సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ పర్యవేక్షణ





**భూపాలపల్లి బ్యూరో జనవరి 17 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9 వ తేదీలలో జరిగే మహా కుంభాభిషేకం, మే లో జరుగు సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మే15 నుండి 26 వరకు జరుగు సరస్వతీ పుష్కరాలు, ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభి షేకం కార్యక్రమాలు నిర్వహణ,ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో దేవస్థానం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వైద్య శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి సుమారు 20 వేల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గోపురం పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, లైటింగ్, దుస్తులు మార్చుకొరకు గదులు, స్నానాలు చేయడానికి కుళాయిలు, ఘాట్స్, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అధికారులకు చేయాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. పుష్కరాలు నిర్వహణకు అన్ని శాఖల అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పుష్కరఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి నది ప్రమాదాలు జరగకుండా ప్రమాదం హెచ్చరికల సూచిక బోర్డులతో కూడిన ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ అండ్ బి నుండి గంగారం క్రాస్, కాళేశ్వరం వరకు రోడ్డును మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలని, ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు తాత్కాలికంగా పారిశుధ్య ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు స్థలం, విఐపి ఘాట్, ప్రధాన ఘాట్ నుండి విఐపి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, మెయిన్ రోడ్డు నుండి ఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టే పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ బోనాల కిషన్, డిపిఒ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల అధికారులు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పడకేసిన పారిశుధ్యం

**– గ్రామంలో పర్యవేక్షణ చెయ్యని కార్యదర్శి**

**– అంతంత మాత్రం గానే పారిశుద్ధ్య పనులు**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 17 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో పారిశుధ్యం పడకేసిందనే చెప్పవచ్చు గత కొద్ది రోజులుగా మిషన్ భగీరథ నీరు రోడ్డుపై వచ్చి చేరడంతో ప్రధాన కూడలి వద్ద బురదమయంగా మారుతుంది. అంతేకాకుండా ఇళ్లల్లో శుభ్రం చేసినటువంటి అపరిశుభ్రమైన నీటిని రోడ్లపైకి వదలడంతో ప్రధాన రహదారులు కంపు కొడుతున్నాయి. రహదారికి ఇరువైపులా బురద ఏర్పడి తాజాగా ఓ ఇద్దరు వ్యక్తులు జారిపడ్డట్టు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత గ్రామ కార్యదర్శి గాని, స్పెషల్ ఆఫీసర్ గానీ స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ**



**వరంగల్ సిటీ, జనవరి 17(ప్రజాజ్యోతి):** డ్రగ్స్ రహిత తెలంగాణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి సురేఖ శుక్రవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగ బత్తిని కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో ఘనంగా దీపారాధన కార్యక్రమం

**పర్వతగిరి, జనవరి 17 (ప్రజా జ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రెండవ రోజు దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మీత్ ఉల్లా హుస్సేన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడుగు బిక్షపతి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, సూపరిండెంటెంట్ షేక్ ముంతాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, సారంగపాణి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు ముజావర్లు ఎండి గౌస్, ఎండి యాకుబ్ పాషా, ఎండి షాబీర్ పాషా, ఎండి ఖాజా పాషా దర్గా సిబ్బంది, అశేష భక్తజనం పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 16, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వే ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ఇండ్ల వద్ద సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అర్హులైన వారి అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే అధికారులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## అర్జున అవార్డును అందుకున్న దీప్తి జీవంజికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**పర్వతగిరి, జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రపతి భవన్లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ నాటి నుంచి గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవిస్తూ అలాగే మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని గుర్తుచేశారు.



# ఛలో మహబూబాబాద్ సభను విజయవంతం చేయాలి

**ఎనగందుల శ్యాంసుందర్ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు**

**రాయపర్తి ,జనపతి 17 ,ప్రజా జ్యోతి**

ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని మండల ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ కోరారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సమావేశము ఏర్పరచడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందాటి సుదర్శన్ రెడ్డి ఉమ్మడి జిల్లాల కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు హపావత్ పంతులు నాయక్ ,ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్, సహాయ కార్యదర్శి తేజావత్ సంతోష్ నాయక్, మండల కమిటీ సభ్యులు వలబోజు హరిప్రసాద్, మున్నా వత్తు సేవిలాల్ మునవతు లక్ష్మణ్ పోగులకొండ రాజమల్లు దురిశెట్టి కొమురయ్య పాల్గొని 19



జనవరి 2025 రోజున జరిగే చలో మానుకోట వెళ్ళుటకై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ చలో మానుకోట వెళ్లే మండల ఉద్యమకారులందరూ తమ తమ పేర్లను అధ్యక్షుల వారికి ఒకరోజు ముందుగా అందజేయాలని తెలిపినారు. మండల కేంద్రము నుండి మానుకోట వెళ్ళుటకు వాహనాలను, ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# ఆదివాసి చట్టాలకు అధికారుల తూట్లు

**– గిరిజన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం**

**– గిరిజనేతరులకు హక్కులు కల్పిస్తున్నారని ఆవేదన**

**– ఏఎస్పీ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

**వెంకటాపురం,జనవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం ఏజెన్సీ సమస్యల పరిష్కారానికై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 20న జరిగే ర్యాలీ, మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక.సతీష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఆలుబాక గ్రామ పంచాయితీ లో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తూర్స. కృష్ణ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పర్శిక.సతీష్ పాల్గొని మాట్లాడారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పాలకులకు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీలో గిరిజనేతరులకు అన్ని విధాలుగా హక్కులు కల్పిస్తుందని మండిపడ్డారు.1970 తర్వాత మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలసలు వస్తున్న గిరిజనేతులపై చట్టప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొన్ని డిమాండ్లను ఆయన వ్యక్తపరిచారు.(1)ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలోని1/59,1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సం,తర్వాత గిరిజనేతరులకు ఇచ్చిన పట్టా పుస్తకాలు రద్దు చేయాలి.(2)షెడ్యూల్ ఏరియాలో జీ.ఓ ఎంఎస్.నెం.3 పై మినీ అసెంబ్లీ అయినటువంటి ట్రైబల్ అడ్వైయిజరి కమిటీలో,అసెంబ్లీ తీర్మానం చేసి చట్టంగా మార్చాలి.(3)ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి.(4)ఏజెన్సీ ప్రాంతంలోనికి గిరిజనేతరుల



వలసలను అరికట్టాలి.(5)ఐదవ షెడ్యూల్ భూభాగంలో పీసా అనుమతులేని ప్రభుత్వ భూ అక్రమన బహుళ అంతస్థుల నిర్మాణం అరికట్టాలి.(6)పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసి రైతులకు పట్టాలి ఇవ్వాలి.(7)నీటి సౌకర్యం లేని ఆదివాసి భూములకు పంట బోర్లు,త్రి ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలి.(8)గిరిజన సొసైటీలకు క్యూబిక్ మీటర్ కు 220 రూపాయలు నుంచి 450 రూపాయలకు పెంచాలి. (9)గిరిజన సొసైటీలకు ఇసుక బిల్లులు సకాలంలో చెల్లించాలి. (10)ఏజెన్సీ ప్రాంతంలో గవర్నమెంట్ డిపార్ట్ మెంట్ లో ఉన్న వందశాతం ఉద్యోగాలను ఆదివాసి యువతి యువకులతో భర్తీ చేయాలి. అనే డిమాండ్స్ తో ఏటూరు నాగారం మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం నుండి ఐటీడీఏ వరకు నిర్వహించే ర్యాలీ,మహా ధర్నా జయప్రదం చేయాలని అన్నారు.ఆదివాసి సమాజం భవిష్యత్తుకై ఉద్యమిద్దాం!మన హక్కులు మన చట్టాలను రక్షించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స.కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి.రాంబాబు, తుర్స. చంటి, ముత్తయ్య, మీడియం అర్జున్, సంధ కన్నయ్య, మడకం ప్రసాద్, కుంజ నాగేశ్వరరావు, మడి సమ్మయ్య,ఆదివాసి ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా జలప్రభ పథకం దళితులకు వర్తింపజేయాలి

**– సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం. నగేష్**

**వెంకటాపురం,జనవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా జలప్రభ పథకం ప్రవేశపెడుతూ గిరిజన రైతులకు వందశాతం సబ్సిడీతో వ్యవసాయ పంప్ సెట్లు సోలార్ తో 6 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నందుకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం.నగేష్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని బెస్తగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన నేతకాని కులస్తుల అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ జలప్రభ స్కీమ్ లో భాగంగా గిరిజన రైతులకు రేవంత్ సర్కార్ వందశాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు ఇవ్వనుందని,ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ కింద నాలుగు ఎకరాల్లోపు భూములు సాగు చేస్తున్న 2.30 లక్షల మందికి బోరు వేసేందుకు మోటార్‌కు అయ్యే ఖర్చును కూడా అందించనుందని తెలిపారు. ఒక్కో రైతు యూనిట్ ఖర్చు రూ.6 లక్షలుగా నిర్ణయించి నందు కు సంతోషిస్తున్నామన్నారు. కానీ వందల ఏళ్ళుగా తాతల ముత్తాతల కాలం నుండి ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు భూమిపై హక్కులు లేవని,రాజకీయ రిజర్వేషన్ లేదని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని తద్వారా దళిత సమాజం అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ రైతులంతా చిన్న సన్న కారు రైతులేనని వారికి భూమిపై హక్కులు కల్పిస్తూ ఇందిరా జలప్రభ పథకం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు రామటెంకి నవీన్,జాడి వెంకటేశ్వర్లు,రామటెంకి జానకిరావు,జిమిడి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# 18న ములుగులో జరిగే సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**– వేలాదిగా దళిత పులి బిడ్డలు రావాలి**

**– పిలుపునిచ్చిన ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యాం మాదిగ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని గ్రామాలలో మాదిగ దండోరా నాయకులు ఈనెల 18న ములుగులో జరిగే సన్నాహా ప్రదర్శనకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు మోరె లింగస్వామి మాదిగ, దొమ్మటి రమేష్ మాదిగలతో కలిసి ఆయన గ్రామాలకు వెళ్లి మాట్లాడారు ప్రతి ఒక్క మాదిగ ముద్దుబిడ్డలు డప్పు సంకన వేసుకోని రావాలని, రాష్ట్ర ప్రభుత్వనికి వణుకు పుట్టాలని, ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఫిబ్రవరి 7 జరిగే వేయి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగలకు జరిగే అన్యాయాన్ని మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని మొత్తం మాదిగల కోసం త్యాగం చేస్తున్నాడని, అలాంటి మంద కృష్ణ మాటకు మనమందరం కలసి పోరాడుదామని,మన సిర్రా చిటికె ఏమంటుందో వింటివా ఓ మాదిగ.. హైదరాబాద్ రాజధాని నగరం నలువైపులా దద్దరిల్లెలా జాతి వ్యతిరేకుల గుండెలు అదిరేలా..ని డప్పుల దరువేయమని,అంటుందని, ముప్పై ఏళ్ళ పోరాటానికి డప్పు శబ్దంతో ముగింపు పలుకమంటుందని,లక్షల మంది నిరుద్యోగ మాదిగ యువకుల ఆకలి కడుపు నింపమంటుంది. నువ్వు వేసే దరువు పాలకుల గుండెల్లో గునపమై దిగాలి, సంకన డప్పుతో రమ్మని జాతి పెద్దన్న మంద కృష్ణ మాదిగ పిలుస్తున్నారని అన్నారు. అన్నలారా..హైదరాబాద్ నగరానికి లక్ష డప్పుల శబ్దంతో జాతి చిరకాల స్వప్నం ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శనతో సాధించుకుందామని అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల గ్రామ నాయకులు సుమన్, మహేందర్, ధర్మేందర్,రాజేందర్,అఖిల్ రజనీకాంత్,సామర్ల మొగిలి, సామర్ల ఐలన్న, శనిగరపు భాస్కర్,మారెపల్లి సమ్మయ్య, రాజయ్య,జూపాక రమేష్, మారెపల్లి రాజు,వంశీ పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై కులం పేరుతో దూషించిన ఎక్సైజ్ ఎస్సై

**– దుర్భాషలాడిన ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**– న్యాయం చేయాలని వేడుకుంటున్న గిరిజన మహిళ హంసలి**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన జాటోత్ హంసలి అనే గిరిజన మహిళపై ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ కులం పేరుతో దూషిస్తూ దుర్భాషలాడినట్లు బాధితురాలు హంసలి తెలిపారు.ఈ మేరకు బాధితురాలు హంసలి మాట్లాడుతూ.శుక్రవారం ఉదయం 8 -30 గంటలకు ములుగు ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ మా ఇంటికి వచ్చి లంబాడీలంతా ఎప్పటికీ గుడుంబా పెడతారా.. అంటూ,ఈ లంబాడి ముండలకు ఏపని పాట లేదు అంటూ ఎక్సైజ్ ఎస్సై కులం పేరుతో దూషిస్తూ దుర్భాషలాడినట్లు తెలిపారు.నేను తప్పు చేస్తే నాపై కేసు చేయాలి తప్ప నా కులం పేరుతో నన్ను దూషిస్తూ అసభ్యకరంగా మాట్లాడిన ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఉదయం గ్రామంలోకి ఎక్సైజ్ ఎస్సై వచ్చినప్పుడు గ్రామంలో మిగతా ఎనిమిది,తొమ్మిది మందిని పట్టుకొని వారిపై కేసు చేయకుండా నాపై కక్షపూరితంగా మాట్లాడి కేసు చేసినట్లు ఆవేదన వ్యక్తులు చేశారు.నన్ను అసభ్యంగా తిడుతూ దుర్భాషలాడిన ఎక్సైజ్ ఎస్సై లింగాగౌడ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**వెంకటాపురం,జనవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 2025 జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరీక్ష కేంద్రం నిర్వహణ అధికారి జీవివి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పాలేరు నవోదయ విద్యాలయం నుండి పర్యవేక్షణ అధికారిగా నియమించబడ్డ రామకృష్ణ ఉపాధ్యాయుల బృందంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..నవోదయ ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత కోసం నిర్వహించే ఈ పరీక్షా కేంద్రంలో వెంకటాపురం,వాజేడు మండలాలకు చెందిన వివిధ పాఠశాల విద్యార్థులు తెలుగు మీడియం నుండి 45,ఇంగ్లీష్ మీడియం నుండి 67,మొత్తం112 మంది హాజరవుతున్నట్లు తెలిపారు.పరీక్షలు రాసే విద్యార్థులకు



ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.పరీక్ష ఉదయం 11:30 నిమిషాల నుండి1:30 నిమిషాల వరకు జరుగుతుందని,విద్యార్థులు ఉదయం10 గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని పరీక్ష కేంద్రం నిర్వహణ అధికారి తెలియజేశారు.

# ములుగు జిల్లాకేంద్రంలో మాదిగల సన్నాహక సమావేశం

**– హాజరుకానున్న మంద.కృష్ణమాదిగ**

**– విజయవంతం చేయాలన్న వావిలాల.సాంబశివరావు**

**వెంకటాపురం,జనవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు,లక్ష డబ్బులు మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన కోసం జిల్లా కేంద్రంలో జరిగే సన్నాహక సభను విజయవంతం చేయాలని వెంకటాపురం మండల ఇన్చార్జ్ వావిలాల.సాంబశివరావు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ప్రాంగణంలో మండల అధ్యక్షుడు తోకల.శివ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ..శనివారం జిల్లా కేంద్రంలో జరిగే సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మంద.కృష్ణ మాదిగ హాజర కానున్నారని తెలిపారు.ఆయన పాల్గొనె ఈ సభను మాదిగ యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.30 సంవత్సరాల వర్గీకరణ పోరాటం చివరి ఘట్టానికి చేరుకున్న క్రమంలో మాదిగ,మాదిగేతర కులాల హక్కులు,సమానవాట



కోసం జరిగే ఆత్మగౌరవ పోరాటానికి ప్రతి మాదిగ బిడ్డ రాజకీయాలకతీతంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ కు తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు యాసం. మహేష్,అధికార ప్రతినిధి వెల్పుల.మనోజ్,మాజీ మండలాధ్యక్షుడు చెన్నం. నరేష్,సీనియర్ నాయకులు మల్లికార్జున్,మల్లేష్ సామాజిక కార్యకర్త తిప్పనపల్లి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసి నిర్వహణ మరిచారు

**పల్లెల్లో ఆహ్లాదరకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలకు శ్రీకారం చుట్టింది. కానీ క్షేత్రస్థాయిలో పల్లె ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది.**

**గార్ల, జనవరి 17(ప్రజా జ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని పోచారం గ్రామ పంచాయతి లో ఏర్పాటు చేసిన మెఘా పార్కు కళాహీనంగా మారిపోయింది. పంచాయతి సిబ్బంది సైతం మొక్కల సంరక్షణను గాలికి వదిలేసారు. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక స్పెషల్ ఆఫీసర్లను నియమించిన ఈ సంవత్సర కాలంలో పంచాయతి సిబ్బంది మండల అదికారుల నిర్లక్ష్యం తప్ప మొక్కల సంరక్షణ కొరకు తీసుకున్న జాగ్రత్తలు కనుచూపు మేరలో కుడ కనిపిచడం లేదు.లక్షల రుపాయలతో ఏర్పాటు చేసిన మెఘా పార్కు పిచ్చి మొక్కలు ముళ్ళ చెట్లతో నిండి ఉందని ఇది కేవలం అదికారుల అలసత్వంతోనే ప్రజా ధనం వృదా అయిందని విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీల అదికారులు గ్రామాల్లో ఉండకుండ రోజులో ఎక్కువ సమయం మండలంలోని మండల కార్యాలయాల్లో ఉండడం వల్ల గ్రామ పాలన సజావుగా జరండం లేదని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పకైన మెగా పార్కు గేట్లు అమర్చి పర్యాటకులు వీక్షించే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆ దిశగా అదికారులు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు. ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనం నీళ్ళ,నిర్వహణ సరిగా లేక మొక్కలు నిలువునా ఎండిపోతున్నాయి. కనీసం బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని ఎంతో వ్యయం చేసి నిర్వహణ మరిచారు.దాదాపు 10 ఎకరాల లో ఏర్పాటు చేసిన మెగాపార్క్ కి కనీసం గేట్ లేదు. లక్షల నిధుల తో వెచ్చించి వనాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకు రెండు సంవత్సరాలు నిర్వహణ చేపట్టి



అనంతరం వదిలేశారు. దీంతో మొక్కల సంరక్షణ లేక ప్రస్తుతం వేసవిలో బోరు బావుల్లో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయి మొక్కలకు నీరందక వేలాది మొక్కలు ఎండుముఖం పట్టాయి.రూ.లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి నిర్లక్ష్యంగా వదిలేయడం ఏమిటని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు కూడా అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కారకులపై చర్యలు తీసుకొని బృహత్ పల్లె ప్రకృతి వనంలో నీటి సౌకర్యం కల్పించి మొక్కలను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి లక్షణంగా వదిలేశారు. సంరక్షణ బాధ్యతను మరిచిన నిర్వాహకులు నీటి వసతి లేక ఎండిపోతున్న మొక్కలు ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టిన పల్లె ప్రకృతి వనాలను తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే విధుల పట్ల అలసత్వం వహించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**– రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**– డ్రగ్స్ రహిత తెలంగాణ ప్రచార కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ**



**వరంగల్ సిటీ, జనవరి 17 (ప్రజాజ్యోతి):** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల రాష్ట్ర ప్రజలను జాగృతం చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర పౌర సమాచార మరియు రెవెన్యూ శాఖ మంత్రి మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్ పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబాను దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పర్వతగిరి, జనవరి 17 (ప్రజా జ్యోతి)**

పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గా ఉత్సవాలలో భాగంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు యాకుబ్ షావలి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు షబ్బీర్ అలీ, మాదుగుల రాజు, మాజీ సర్పంచులు జడల కృష్ణ, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, బండి సంతోష్, బుర్ర యాకయ్య, మనోహర్,పాషా, అన్నారం గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు తాగిన యువకుడు మృతి

**వెంకటాపురం,జనవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం మూడు రోజుల క్రితం క్రిమిసంహారక మందు సేవించిన యువకుడు మరణించినట్లు వెంకటాపురం ఎస్ఐ కొప్పుల.తిరుపతిరావు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పానెం. నవసందీప్,తండ్రి వెంకటేశ్వర్లు,వయస్సు:20 సంవత్సరాలు, మండల కేంద్రంలోని శివాలయం వీధిలో నివసించే వాడ బలిజ సామాజిక వర్గానికి చెందిన యువకుడు తన వ్యక్తిగత సమస్యల కారణంగా గత మూడు రోజుల క్రితం బుధవారం రాత్రి గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన కుటుంబ సభ్యులు అతనిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి,అక్కడి నుండి వరంగల్ ఎంజీఎంకు,ఆ తర్వాత కొత్తగూడెం ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తుండగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించడం జరిగిందని తెలిపారు.ఈ విషయంపై మృతుని తండ్రి పానేం.వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# నూతన ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

**టేకుమట్ల జనవరి 17 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ గా దాసరి సుధాకర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్,ప్రధాన కార్యదర్శిఆకునూరు తిరుపతి,మాజీ ఎంపీటీసీ ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి,మాజీఎంపీపీ బందెల నరేష్,మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్,పొన్నం చంద్రయ్య,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్,చదువు మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి,టేకుమట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి, గిరవెన భాస్కర్, పెర్కారి నర్సింగరావు,



రామకృష్ణ గౌడ్, ప్రభాకర్ రావు, గువ్వాడి లక్ష్మణ్, మహేష్,రాజయ్య, మహేందర్ కట్ల శ్రీనివాస్,చిలుకాని శంకర్,నూనేటి కుమార్,పెసరు ప్రకాష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాలుగోన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సింగరేణి జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17** సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 19 న గణపురం మండలం నగరంపల్లి గ్రామం లో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఏరియాలోని ఓసీ-3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు రేమెడియేషన్ మేజర్స్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఈ నెల 19 ఆదివారం ఉదయం 8 గంటలకు నగరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు ఈ వైద్య శిబిరంలో నిపుణులైన సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 2డీ-ఎకో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి కె. మారుతి తెలిపారు. నగరంపల్లి కొండం పల్లి, ధర్మారావుపేట పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సింగరేణి సంస్థ అందిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫీల్డ్ విజిట్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి**

**టి.వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, ఉమ్మడి వరంగల్ జిల్లా, సర్వే పరిశీలకులు**

**రాయపర్తి ,జనవరి 17 ,ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందడం కోసం ఫీల్డ్ విజిట్ ను పారదర్శకంగా నిర్వహించి అర్హులకు పథకాలు అందేలా చూడాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ పథకాల ఫీల్డ్ విజిట్ పరిశీలకులు వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో క్షేత్ర కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామాలలో చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ విజిట్లు చేసే సర్వే ఏ విధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు గ్రామాలలో పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై సమీక్షించారు. మైలారం జలాశయం



లో భూములు కోల్పోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు అందిన సహాయ వివరాలు తెలుసుకున్నారు.ముఖ్యంగా గ్రామాలలో సర్వే విజిట్లో ఎదుర్కొంటున్న సమస్యలు పై వివరాలు అడిగి సర్వేను అధికారులు సర్వేను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అర్హులకే పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ. ఈ.వో ప్రకాష్, ఏ .పీ .ఓ కుమార్, ఎమ్.ఆర్.ఐ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 17 (ప్రజా జ్యోతి)**



సైబర్ నేరాల పట్ల ప్రజల ప్రమాదంగా ఉండాలని ప్రభుత్వ ఏజెన్సీల పేరుతో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని, ప్రజలు ఎవరూ డిజిటల్ అరెస్ట్ ను నమ్మవద్దని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరగాళు లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్లు,వివిధ రకాల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ఆశచూపి మోసం చేస్తున్నారని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికి చెప్పొద్దనీ, అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిదనీ, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదనీ, అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలని ఎస్పి సూచించారు. ఎలాంటి నేరంలోనైనా డిజిటల్ అరెస్టులు ఉండవని, అలా ఎవరైనా బెదిరించారంటే, మోసం చేస్తున్నట్టే అని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదును ఇతరుల ఖాతాలోకి బదిలీ చేయొద్దన్నారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా పోలీసులు గ్రామాల్లో, పాఠశాలు, కళాశాల్లో అవగాహన కల్పిస్తున్నారనీ, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని, సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఎస్పి సూచించారు.

# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ మండల నాయకుల పరామర్శ

**టేకుమట్ల జనవరి 17 ప్రజాజ్యోతి న్యూస్**



మండలంలోని దుబ్యాల గ్రామంలో బీఎస్పీ నాయకులు సంగి రవి తండ్రి సంగి రత్నం అనారోగ్యంతో మరణించారు. అలాగే బిళ్ళకంటి రమణమ్మ ఇటీవల మృతి చెందినారు వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్.వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శిఆకునూరి తిరుపతి,మండల నాయకులు ఆది రఘు,బందెల నరేష్, మారం లింగారెడ్డి, ఉద్దమారిమహేష్, పొన్నం చెంద్రయ్య, గువ్వడి లక్ష్మణ్,స్థానిక మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు,గ్రామకమిటీ అధ్యక్షుడు బంగారి, నాయకులు బిల్లకంటి లక్ష్మణ్ రావు,గట్టు రవి, గుండవెన. మొగిలి,బిక్కినేని రవీందర్ రావు, చెన్నూరు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండలంలో కొనసాగుతున్న నాలుగు పథకాల సర్వే



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే గణపురం మండలంలో కొనసాగుతుంది. శుక్రవారం చెల్పూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, రెవెన్యూ సిబ్బంది అశోక్ లు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలపై సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈనెల 20 వరకు కొనసాగనున్న సర్వే ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటున్నారు. అదేవిధంగా 21 నుండి 24 వరకు గ్రామ సభలు జరగనున్నాయి.

# భూపాలపల్లి జేమ్స్ పరపతి సంఘం అధ్యక్షునిగా గుర్రపు రవీందర్ ఎన్నిక

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 17.**

భూపాలపల్లి పట్టణంలోని వివిధ కళాశాలలో విద్యాబోధన చేసిన అధ్యాపకులు మరియు యాజమాన్యం మిత్రులందరు కలసి మూడు సంవత్సరాల క్రితం జేమ్స్ కమిటీని ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుతం పాత కమిటీని రద్దుచేసి ,ఈరోజు నూతనంగా కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా బిల్లా రాజిరెడ్డి గారు వ్యవహరిస్తూ ,అధ్యక్షునిగా గుర్రపు రవీందర్, సెక్రటరీగా సవ్వాసి బీరయ్య, ట్రెజరర్ గా అశోక్, ఉపాధ్యక్షులుగా స్వామి , అడ్వైజర్ గా బాలునాయక్ ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నిక పట్ల అధ్యాపకులందరు సంతోషం వ్యక్తపరిచి కమిటీకి శు భాకాంక్షలు తెలియుజేయడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి





మొదటి పేజీ తరువాయి

సంబంధిత శాఖల అధికారులతో ఆయా పథకాల అమలు తీరుతెన్నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. సబ్సిడీ రుణాలు సకాలంలో అందకపోవడం వలన షెడ్యూల్ కులాల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ తగ్గిపోవడం జరుగుతుందని, ప్రభుత్వం, అధికారులు సబ్సిడీ రుణాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎంతమంది రైతులు జిల్లాలో సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాల జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనలో కూడా షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. షెడ్యూల్డ్ కులాలలో ఔత్సహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. పేద దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. న్యాయవిద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి ప్రభుత్వ సహాయం అందుతున్న విషయాన్ని పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీ కమిషన్ కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందించే జాతీయ ఎస్సీ కమిషన్ లో తెలంగాణ నుంచి వడ్డేపల్లి రామచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను అర్హులైన షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించాల్సిన పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనేది వివిధ శాఖల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు షెడ్యూల్డ్ కులాలకు ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అందుతున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. సంక్షేమ పథకాలు, కేంద్రం నుండి వచ్చే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, తదితర అంశాలను చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ ల్యాండ్ వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నా, సాదా బైనామా ద్వారా వేరే వ్యక్తులు చేయించుకున్నా అది చట్టబద్ధత కాదన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులే అసలైన హక్కుదారులు అని అన్నారు. ఇదే విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలన్నారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలని వీరన్న సన్నిధిలో పల్లా ప్రత్యేక పూజలు





**భీమదేవరపల్లి, జనవరి 17 ప్రజా జ్యోతి....** ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన మండలంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవాలయానికి విచ్చేసిన పల్లాకు దేవస్థానం అర్చకులు, కార్యనిర్వాహణాధికారి, చైర్మన్ ఘనంగా స్వాగతం పలికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత 50 సంవత్సరాలుగా స్వామి వారిని దర్శించుకుంటున్నానని అన్నారు. గతంలో తాను కుటుంబ సభ్యులతో చిన్నప్పుడు ఎడ్ల బండిపై వచ్చే వాళ్ళం అన్నారు. ప్రస్తుతం ట్రాక్టర్లు ,కార్లు తదితర వాహనాల్లో భక్తులు అనేకమంది స్వామివారి దర్శనానికి వస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని , తెలంగాణలోని ఈ దేవాలయం దర్శనీయ స్థలం అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి జనగామ, హైదరాబాద్ నుండి కొత్తకొండకు విచ్చేసి భక్తులకు సౌకర్యార్థం రహదారులను నిర్మించినామని తెలిపారు .ఈ ప్రాంత ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. వేలేరు నుండి కొత్త కొండకు వచ్చే రహదారులు పనులు నిర్మాణ దశలో ఉన్నాయని త్వరలో పూర్తి అవుతాయని అన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి చాడ సరిత రెడ్డి, మాజీ ధర్మసాగర్ మండల అధ్యక్షులు దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ సంపత్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్, జానీ టిఆర్ఎస్ మండల ఇన్చార్జి భూపతి రాజ్, మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పారదర్శకంగా ఎంపిక చేయాలి

**– సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

**మరిపెడ,జనవరి17(ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డులు భూమిలేని రైతు కూలీలకు కూలి భరోసా మొదలగు సంక్షేమ పథకాలు జనవరి 26వ తారీఖున ప్రారంభమయ్యే పథకాలన్నిటికీ గ్రామ సభలో అధికారులు



పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అధికారులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సహకరించాలని పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను గ్రామసభలో పారదర్శకత పాటించి అర్హులైన ప్రతివారికి ఎంపిక చేయాలని ఏకకాలంలో రెండు పంటల రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలి ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సభ ద్వారా అధికారులు రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి భూమిలేని కూలీలకు ఇచ్చే భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనిని 20 రోజులు ఈ పథకంలో లబ్ధి దారులుగా చేకూర్చి వారికి ఈ పథకాన్ని కూడా వర్తింప చేయాలి నూతన రేషన్ కార్డులను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి పేర్లు నూతన రేషన్ కార్డులలో జాబితాలో రాలేదు వాటిని కూడా అధికారులు పున పరిశీలించి అందరి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరడం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, అంజి,మొదలగువారు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 17.**



పూర్వ విద్యార్థుల కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాడెంట్, సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె పిల్లలు ముగ్గురు సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుకున్నారు. కావున శుక్రవారం సంఘమిత్ర ట్రస్ట్ సభ్యులు బొమ్మ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ సంఘమిత్ర కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ట్రస్టు తరపున నిరుపేదలైన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఇ. హరికృష్ణ, లెక్చరర్స్ ఆనంద్, టీ.నరేష్, ఎన్. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఉర్సు ఉత్సవాలు

**హసన్ పర్తి,జనవరి-17(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామంలో హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు హసన్ పర్తి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సర్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉర్సు ముగింపు ఉత్సవాలకు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, సందరాజు, సంతోష్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధిపతి ఎండి యాకూబ్ పాషా నాగారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు ఈ ఎండి యాకూబ్ పాషా తెలిపారు. నాగారం ముస్లిం మత పెద్దలు ఎండి అంజాత్, సల్మాన్, పట్టా జానీ, షారుక్ ఖాన్, జావేద్, ఎస్డి యాకూబ్, ఖాదర్, రుకుమిద్దీన్, నిజాముద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



